క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రోగులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

ఏటూరునాగారం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆస్పత్రిలోని రోగులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కావాల్సిన మందులు, సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, సులేమాన్, సరికొప్పుల శ్రీనివాస్, సత్యం, హన్మంత్, నాగరాజు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు



విన్యాసాలు చేస్తున్న శివసత్తులు

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలో శ్రావణమాసంను పురస్కరించుకొని పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని శివసత్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బయలుదేరారు. శివసత్తుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు, బెల్లం పానకం, కోడి, యాటలతో మొక్కులు చెల్లిస్తున్నారు. పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో జక్కుల భవాని, ట్రాన్స్‌జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు లెజెండ్ ఓరుగంటి లైలా మలకమ్మ, యాకమ్మ, కల్పనమ్మ, మొగిలి, నర్సయ్య, శైలేందర్, రమేష్ పాల్గొన్నారు.

పదవీ కాలం పొడిగింపుపై హర్షం



సీఎం , మంత్రులు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న పాలకవర్గ సభ్యులు

ములుగు రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించడంతో పాలకవర్గం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కల చిత్రపటాలకు పాలకవర్గం సభ్యులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, డైరెక్టర్లు బైకాని సాగర్, బోయిని రాజు, హర్షం సమ్మయ్య, వేల్పూరి సత్యనారాయణ, గుగులోత్ కిషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టుల పంపిణీ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని కాల్వపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు, మేడారం సమ్మక్క పూజారి సిద్దబోయిన స్వామి యునిఫాం టీషర్టులను పంపిణీ చేశారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన కుమారుడు రోహిత్ రితిక్ పుట్టినరోజు సందర్భంగా 50 మంది విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం ఈసం నర్సయ్య చేతుల మీదుగా యూనిఫాం టీషర్టులు అందజేశారు. టీషర్టులు పంపిణీ చేసిన స్వామిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, పీఈటీ రవి, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ధనలక్ష్మి, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయాల్లో తహసీల్దార్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓలు, పోలీస్‌స్టేషన్‌లో సీఐలు, ఎస్సైలు, పీఏసీఎస్‌లో చైర్మన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్లు, స్వచ్ఛంద సంస్థ కార్యాలయాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, ఆయా పార్టీల వద్ద అధ్యక్షులు, ముఖ్యనాయకులు, ప్ర భుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళా శాలల్లో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా పాఠశాలలో పిల్లలు దేశభక్తి గీతాలు పాడగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. యువతలో దేశభక్తి చైతన్యం పెంచేందుకు ర్యా లీలు, క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు త్రివర్ణ పతాకాలను ఊపుతూ జై హింద్ నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఎస్ఎస్ తాడ్వాయి : జెండావిష్కరిస్తున్న ఎంపీడీఓ సుమనవాణి



మంగపేట : సెల్యూట్ చేస్తున్న ఎస్సై టీవీఆర్ సూరి



ఏటూరునాగారం: డిగ్రీ కళాశాలలో జెండాకు నమస్కరిస్తున్న ప్రిన్సిపాల్ రేణుక, అధ్యాపకులు, విద్యార్థులు



కన్నాయిగూడెం: ఆస్పత్రి ఆవరణలో జెండా విష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అభినవ్



వెంకటాపురం (ఎం): జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ గిరిబాబు



గోవిందరావుపేట: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మమత



వాజేడు: జెండా ఎగుర వేస్తున్న ఎస్సై సతీష్



వెంకటాపురం (కె) : జెండావిష్కరించి నినాదాలు చేస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్



ములుగు రూరల్ : జెండా ఎగుర వేస్తున్న నాయకులు



మంగపేట : స్వాతంత్ర్యోద్యమ నాయకుల వేషధారణలో విద్యార్థులు



వెంకటాపురం (ఎం): జీపీ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ జయంతి



వాజేడు: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మంగపేట : జెండావిష్కరిస్తున్న చైర్మన్ రమేష్



గోవిందరావుపేట: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సృజన్ కుమార్



ఏటూరునాగారం : జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్



వెంకటాపురం (కె) : జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నేత సయ్యద్ హుస్సేన్



వాజేడు : జెండావిష్కరిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు



ఏటూరునాగారం : దేశ నాయకుల వేషధారణలో షైనింగ్‌స్టార్ విద్యార్థులు



కన్నాయి గూడెం : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సర్వర్



గోవిందరావుపేట : 5వ బెటాలియాన్‌లో జెండా ఎగురవేస్తున్న కమాండెంట్ సుబ్రహ్మణ్యం



వెంకటాపురం (కె) : జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంబాబు



మంగపేట : జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



ఎస్ఎస్‌తాడ్వాయి : జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



ఎస్ఎస్‌తాడ్వాయి : జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎస్ఎస్‌తాడ్వాయి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



ఏటూరునాగారం : బీజేపీ కార్యాలయం వద్ద నేతలు



ఏటూరునాగారం : నృత్యాలు చేస్తున్న చిన్నారులు

‘చర్య తీసుకోవాలి’

కాళేశ్వరం: ఉపాధ్యాయులు విద్యార్థులతో పనులు చేపిస్తూ వాళ్లను పని మనుషులుగా తయారు చేస్తున్నారని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మహదేవపూర్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో రూములు కడిగిస్తూ, బేంచీలు మోపిస్తూ, జెండాలు కట్టిచ్చే పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు జెండా మొస్తు విద్యుత్ షాక్‌కు గురై 24 గంటలు గడిచిన జిల్లా అధికార యంత్రాంగం పరామర్శించకపోవడం బాధాకరం అన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి బా ధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లక్ష్యంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

● ఎంఈఓ, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం మేనక

మంగపేట : విద్యార్థులు లక్ష్యంతో శ్రద్ధతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పాడెం మేనక అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జాతీయ జెండాను శుక్రవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2024–25 విద్యాసంవత్సరంలో పదోతరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో 530 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన ఎండీ, నుస్రాత్‌ను వారి తల్లి దండ్రుల సమక్షంలో గ్రామానికి చెందిన కోలగట్ల నరేష్‌రెడ్డి ప్రోత్సాహకంగా రూ.10,116 నగదును అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు ప్రాముఖ్యాన్ని తెలుసుకుని ఇష్టపడి చదివి మెరుగైన ఫలితాలను సాధించి విద్యను బోధించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు అందజేస్తున్న ఎంఈఓ మేనక

‘జానపద జాతర’ను విజయవంతం చేయాలి

ములుగు రూరల్ : అందరిటీవి ఆధ్వర్యంలో ఈ నెల 21న హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించే జానపద జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ములుగు కళాకారుల సంఘం అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్యక్రమానికి సంబంధించిన పో స్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాకారులు పోరిక సామ్యూల్ నాయక్, గుగ్గిళ్ల సాగర్, యాకయ్య, రహిమొద్దీన్, రవి, తిరుపతి, శంకర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కళాకారులు

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ములుగు రూరల్ : ఆర్టీసీ బస్సు దిగుతూ ప్రమాదానికి గురికావడంతో రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయిన జాకారం గ్రామానికి చెందిన ఆరెందుల రాజయ్య (55) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం బస్సు దిగుతూ ప్రమాదవశాత్తు బస్సు కింద పడిపోవడంతో తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

భూపాలపల్లి రూరల్: పట్టణానికి చెందిన గణేశ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కోరగా రూ.7లక్షల విలువ గల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈమేరకు ఎల్‌ఓసీ పత్రాన్ని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గణేశ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ములుగు రూరల్ : మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన గిరిజన సంఘం, సీపీఎం నాయకుడు దబ్బకట్ల శోభన్ గురువారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు, కాగా శుక్రవారం శోభన్ కుటుంబ సభ్యులను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పరామర్శించారు. అలాగే గ్రామంలో ఇటీవల మృతి చెందిన అల్లెం నాగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నల్లెల భరత్ కుమార్, సుమన్ రెడ్డి, నేపాల్‌రావు, నాగరాజు, మధు, రాజు, రమేష్, తిరుపతి తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సూర్య

దేశంలో నియంత పాలన కొనసాగుతోంది



జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న మంత్రి సీతక్క

● రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

ములుగు రూరల్ : దేశంలో బీజేపీ ప్రభుత్వం నియంతపాలన కొనసాగిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరు జాబితా అడిగితే రాహుల్ గాంధీపై పోలీసులు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఓటరు జాబితాలో బతికున్న వారిని చనిపోయినట్లు, చనిపోయిన వారిని బతికి ఉన్నట్లు చూపుతూ అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. సమగ్ర దర్యాప్తు జపాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారన్నారు. ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. బీజేపీ నియంతృత్వ ధోరణితో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లనున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.